తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
27 ఏప్రిల్ 2024
పేజీలు : 08



# అడుగడుగునా అడ్డంకులే..!

## ముందుకు కదలని గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు..

- పరిహారం చెల్లింపులో కొలిక్కి రాని సమస్య..
- నాడు సర్వేకు వచ్చిన అధికారులను అడ్డగింత..
- నేడు పరిహారం రూ.40లక్షలు ఇవ్వాలని ఆర్డీఓ కు ఫిర్యాదు..
- ఐదేళ్లుగా సమస్యను చక్కదిద్దని ఆఫీసర్లు..

వరంగల్ నుండి మంచిర్యాల వరకు నిర్వహించనున్న నాలుగు లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణానికి అడుగడుగునా అడ్డంకులు ఏర్పడుతున్నాయి.. రోడ్డు నిర్మాణానికి సర్వే పనులు పూర్తయినా, భూమి కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లింపు విషయం కొలిక్కి రాకపోవడంతో గత ఐదేళ్లుగా రోడ్డు నిర్మాణ పనుల్లో కదలిక లేకుండా పోయింది... ఓ వైపు రోడ్డు నిర్మాణానికి గాను సర్వేకు వస్తున్న అధికారులను రైతులు అడ్డుకుంటున్నా, మరోవైపు అధికారులు రైతులకు నోటీసులు పంపిస్తున్నారు... రైతుల భూములకు మార్కెట్ ధర ప్రకారం పరిహారం అందించకపోవడంతో రైతులు అసంతృప్తిగా ఉన్నారు. అతి తక్కువ పరిహారం తమకు వద్దంటూ తమ భూముల్లో సర్వే చేయొద్దంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):

గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి గాను ఆయా జిల్లాలో భూసేకరణపై ఆఫీసర్లు 2019లో కసరత్తు ప్రారంభించారు... వరంగల్ నుంచి మంచిర్యాల వరకు మొత్తం 112 కిలోమీటర్లకు గాను మంచిర్యాల జిల్లాలో 25.5 కి.మీ., పెద్దపల్లి జిల్లాలో 38కి.మీ., జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 24.6 కి.మీ., వరంగల్ జిల్లాలో 23.8 కి.మీ. మేర భూమిని గుర్తించాలని అప్పట్లో అధికారులు నిర్ణయించారు... ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాల్లోని 14 గ్రామాల్లో

మిగతా 2లో..







## తాడిచర్లలో మంచి నీటి కరువు

- కష్టాలు పడుతున్న గ్రామస్తులు

**మల్హర్, ఏప్రిల్ 26(జనంసాక్షి) :** మండల కేంద్ర మైన తాడిచర్ల గ్రామం లోని ఒడ్డేపల్లి, గౌండ్ల పల్లి, సిటీ పల్లి వరకు మానేరు నుంచి బోరు ద్వారా వచ్చే మంచి నీరును గ్రామం లోని ప్రజలం దరూ తాగే నీరు తెచ్చు కోనేవారు. మూడు రోజుల నుంచి మంచి నీళ్లు రాకపో వటంతో తాడి చర్ల వాసులకు మంచి నీటి కష్టాలతో ఇబ్బంది పడుచున్నారు.మంచి నీటి కొరకు పంట పొలాల లో ఉన్న బోరు దగ్గరికి వెళ్లి ప్రజలు త్రాగు నీరు తెచ్చు కోవాలి, లేదంటే పది రూపాయలు పెట్టి మినరల్ వాటరే గతి? సామాన్యులు రోజు మంచినీళ్లు కొనాలిసిందేనా! అధికారులు ప్రజలకు త్రాగు నీరు అందించాలని కోరుచున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు మంచి నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఒక వైపు ప్రభుత్వం ప్రజల కు మంచి నీటికి ఇబ్బంది లేకుండా చూడాలి అని ప్రభుత్వం చెప్పుతుంటే సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అని అన్నారు.

### ప్రియుడు, అక్కతో కలిసి యజమాని ఇంటికి

## కన్నం వేసిన పనిమనిషి

- నిందితులను అరెస్టు చేసిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** తాను పనిచేస్తున్న యజమాని ఇంటిలో నే ప్రియుడు, అక్కతో కల్సి చోరికి పాల్పడిన ముగ్గురు నిందితులను సుబేదారి పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. వీరి నుండి సుమారు 38 లక్షల విలువ గల నాలుగు వందల డబ్బై గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు ఒక కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో 1) కత్రి కళ్యాణి తునిగర్ కళ,వయస్సు: 28, వృత్తి: కూలి (పని మనిషి ) బిల్యా నాయక్ తండా, హుజూర్ నగర్ సూర్యాపేట, ప్రస్తుతం నివాసం,రంగశాయిపేట్, వరంగల్ జిల్లా, 2) మూడు చంటి, వయస్సు: 22, ఆటో డ్రైవర్ మూడు తండ, గొల్లపల్లి, ఛంద్రుగొండ, నెక్కొండ. ప్రస్తుతం నివాసం దీనదయాళ్ నగర్, హన్మకొండ జిల్లా. 3) మౌర్య సునీత, వయస్సు 34 ,వృత్తి కూలి (పని మనిషి), నివాసం ఆవుసల తండా, జామతండ, నైనాల, నెల్లికుదురు, మహబూబాబాద్ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్ట్ కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ వివరాలను వెల్లడిస్తూ. పోలీసులు అరెస్ట్ చేసిన నిందితుల్లో ఒకరైన కత్రి కళ్యాణి తునిగర్ కళ, హనుమకొండ లోని సంతోష్ నగర్ లో నివాసం వుంటున్న డాక్టర్ కీసర ఇంద్రారెడ్డిలో ఇంటి గత కొద్ది కాలంగా పనిమనిషి గా పనిచేస్తున్నది. ఇదే సమయంలో నిందితురాలు తన యజమాని ఇంటిలో పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలను ఉన్నట్లుగా గుర్తించిన నిందితురాలు తన యజమాని

మిగతా 2లో..

# అండర్ - 16 జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఆర్టీసీ కండక్టర్ కుమారుడు

**ఈనెల 29, 30 తేదీలలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో మ్యాచ్**



**నర్సంపేట, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** ఆర్టీసీ నర్సంపేట డిపోలో కండక్టర్ గా పని చేస్తున్న ఎండీ. జానీపాషా కుమారుడు అష్రఫ్ పాషా అండర్ -16 జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు ఎన్నికై, ఈనెల 29, 30 తేదీలలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్ష్మీకాంత్ అరోరా స్టేడియంలో తన సత్తా చూపించబోతున్నట్లు అధికార కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ ఐ.ఎన్.టీ యూ. సీ-స్టాపు అండ్ వర్కర్స్ యూనియన్ (ఎస్. డబ్ల్యూ. యూ) నర్సంపేట డిపో నాయకులు గొలనకొండ వేణు శుక్రవారం విలేకరులకు తెలిపారు ఆయన మాట్లాడుతూ అష్రఫ్ ప్రస్తుతం లక్నెపల్లి బిట్స్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుచున్నాడు. గత నెల హైదరాబాద్ లో జరిగిన అండర్-16 సెలెక్షన్ పోటీలలో తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన వందలాది క్రికెట్ ఆటగాళ్లకు సెలక్షన్స్ నిర్వహించారు. దానిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన అష్రఫ్ పాషా తెలంగాణ రాష్ట్రం నుండి ఒకే ఒక్క ఆటగాడిగా ఎన్నికవ్వడం విశేషం. ఆయన బ్యాటింగే కాకుండా ఆల్ రౌండర్ స్థాయిలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని లక్ష్మీకాంత్ అరోరా స్టేడియంలో ఈనెల 29, 30 తేదీలలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించబోతున్నాడు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు ఈనెల 29, 30 తేదీలలో అష్రఫ్ ఆడబోయే మ్యాచ్ లో విజయం సాధించాలని కోరుకుంటున్నారు.

## ప్రియుడు, అక్కతో కలిసి యజమాని ఇంటికి కన్నం వేసిన పనిమనిషి

ఇంటిలో బంగారాన్ని చోరీ చేయడం ద్వారా సులభం డబ్బుతో సంపాదించడం తో జల్సా జీవితాన్ని గాడపాలానే ఆశ కలిగింది. దీనితో నిందితురాలు గత ఫిబ్రవరి నెల లో మిగితా నిందితురాలైన తన ప్రియుడు మూడు చంటి, అక్క సునీత తో కల్సి తన యజమాని ఇంటిలోని సుమారు 650 గ్రాముల బంగారు ఆభరణాలను నాలుగు దాఫాలుగా చోరికి చేసింది. చోరీ చేసిన బంగారాన్ని నిందితులు అమ్మి ఒక కారును కొనుగోలు చేశారు. తన ఇంటిలో బంగారు ఆభరణాలు చోరీ అయినట్లుగా ఇంటి యజమాని సుబేదారి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో వున్న ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నిందితులను గుర్తించిన పోలీసులు. ఈ రోజు ఉదయం సుబేదారి ఇన్స్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి తన సిబ్బందితో కల్సి ఫారెస్ట్ కార్యాలయము ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానస్పదంగా వస్తున్న కారులో పోలీసులు తనిఖీ చేయగా కారులో నిందితులను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకోని విచారించగా నిందితులు డాక్టర్ ఇంటిలో పాల్పడిన చోరిని అంగీకరించారు. నిందితులను పట్టుకొని చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ డీసీపీ అబ్దుల్ బారి, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, సుబేదారి ఇన్స్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, ఎస్. ఐలతోపాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీపై విమర్శలు సరికాదు



**బేల , ఏప్రిల్ 26 (జనం సాక్షి) :**పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయని బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాలుగు నెలల ప్రజాపాలనపై విమర్శలు చేయడం సరికాదని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం బేల మండలంలోని పర్ధన్ వరుర్ గ్రామంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భారత్, కన్నే రాజు తదితరులు పాల్గొన్నారు.

# 300 వ రోజుకు చేరుకున్న నిత్య ఉచిత అల్పాహార వితరణ కార్యక్రమం



**జనగామ బ్యూరో, ఏప్రిల్ 26(జనంసాక్షి ):** జనగామ లోని చంపక్ హిల్స్ లో మాత శిశు సంక్షేమ ఆరోగ్య కేంద్రం నందు గత 300 రోజుల నుండి ప్రతిరోజూ ఆసుపత్రి లోని గర్భిణీ స్త్రీల యొక్క న వ ో య ం క ం ల కి ఉదయం అల్పాహారం మా లయన్స్ క్లబ్ ఆఫ్ అంతర్జాతీయ సంస్థ యొక్క జిల్లా 320 ఎఫ్ రీజియన్ 6, 7 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దాతలుగా పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య, జనగామ వ్యాపారస్తులు లయన్ ఉప్పుగల్ల రవీందర్ లు అల్పాహారం అందించారు ఈ కార్యక్రమంలో తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు, రీజియన్ చైర్మన్లు, రాపాక విజయ్ శ్రీ రాజశేఖర్ రెడ్డి,జోన్ చైర్మన్లు,జిల్లా అధికారులు గంగిశెట్టి ప్రమోద్, చందుపట్ల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

**చిట్యాల, ఏప్రిల్ 26 (జనంసాక్షి):**మండలంలోని ఒడితల గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రవెల్లి భద్రయ్య తల్లి ఎర్రవెల్లి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారంకుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి పరామర్శించారు. ఈ కార్యక్ర మం లో బండి భగవాన్, పట్టేం శంకరయ్య, బాసాని రమేష్ పసునుటీ రాజు, మెదరి రామ చందర్, గట్టు రాజు, నాయకు లు పాల్గొన్నారు.

## ముమ్మురంగా వాహన తనిఖీలు



**వెంకటాపూర్(రామప్ప) ఏప్రిల్26 (జనం సాక్షి):** జవహర్ నగర్ టోల్ ప్లాజా వద్ద శుక్రవారం రోజున ముమ్మురంగా వాహన తనిఖీలు చేయడమైనది. ఇట్టి వాహన తనిఖీలు ఎలాంటి బండి కాగితాలు లేకుండా నడిపిన బండ్లు సీజ్ చేయబడాయి. పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముమ్మురంగా వాహన తనిఖీలు చేయబడతాయని ఎస్ఐ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వెంకటాపూర్ ఎస్సై, పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు టిఎస్ఎస్పి సిబ్బంది పాల్గొన్నారు.

# అడుగడుగునా అడ్డంకులే..

24.6 కిలోమీటర్ల వరకు భూసేకరణ చేపట్టాల్సి ఉండగా గత నాలుగేళ్లుగా సర్వే పనులు చేస్తూనే ఉన్నారు...

వరంగల్ నుండి మంచిర్యాల వరకు నిర్మించతలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు సర్వే పనులు ముందుకు సాగడం లేదు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లిస్తామని ప్రభుత్వం చెబుతుండగా, ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధర ప్రకారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పరిహారంపై స్పష్టత లేకుండానే పొలాల్లో సర్వేలు చేసి, స్తంభాలు పాతడంపై రైతులు మండిపడుతున్నారు. ఎకరానికి రూ.40 లక్షలు చెల్లించాలని, ప్రత్యామ్నాయంగా భూమి కేటాయిం చాలని, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, ఇంటికో ఉద్యోగం కావాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్య కొలిక్కి రాకుండానే అధికారులు సర్వేకు వస్తుండడంతో పలుచోట్ల రైతులు అడ్డుకుంటున్నారు. గతంలో చిట్యాల మండలం నవాబుపేటలో సర్వే చేసేందుకు వచ్చిన నలుగురు అధికారులను బాధిత రైతులు అడ్డుకొని ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే చేయనీయకుండా అడ్డుకుని అధికారులను వెనక్కి పంపించేయడం జరిగింది. మరికొన్ని ప్రాంతాల్లోను ఇలాంటి ఘటనలే చోటు చేసుకున్నాయి. భూమి కోల్పోతున్న రైతులకు ఇటీవలె రెవిన్యూ అధికారులు నోటీసులు పంపించి మీటింగ్ లు పెట్టి చెప్పినా రైతులు మాత్రం తాము చెప్పిన పరిహారం ఇస్తామంటేనే భూములను ఇస్తాం, లేదంటే ఇచ్చేదిలేదని తెగేసి చెబుతున్నారు. గత మూడు రోజులక్రితం నవాబుపేట గ్రామానికి చెందిన రైతులు ఈ విషయంపై భూపాలపల్లి ఆర్డీఓకు వినతిపత్రం కూడా అందజేశారు. దీంతో అధికారులకు భూసేకరణ విషయం కత్తి మీద సాములా మారింది.

**రోడ్డు నిర్మాణం జరిగితే తగ్గనున్న దూరభారం..**

వరంగల్ నుంచి మంచిర్యాలకు వెళ్లాలంటే, పరకాల, భూపాలపల్లి, మంథని, గోదావరిఖని మీదుగా 150 కి.మీ. ప్రయాణించాల్సి వస్తుంది. కొత్త హైవే నిర్మాణం వల్ల దాదాపు 30 కి.మీ. వరకు దూరభారం తగ్గనుంది. కేంద్రం నిధులతో నిర్మించనున్న ఈ హైవే రోడ్డు పనులు వరంగల్ జిల్లా దామెర మండలకేంద్రం శివారు రింగ్ రోడ్డు నుంచి శాయంపేట, పరకాల మండలాల మీదుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్ల మండలాల వరకు వెళ్తుంది. అక్కడి నుంచి పెద్దపల్లి జిల్లా ముత్తారం, మంథని గుండా మంచిర్యాల సమీపంలోని జైపూర్ వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి నిర్మించనున్నారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే ఈ ప్రాంత ప్రజకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడడంతో పాటు. ఈ ప్రాంత భూముల ధరలకు రెక్కలు వచ్చే అవకాశాలున్నాయి.

**కేంద్రం నిధులతో జాతీయ రహదారులు..**

దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం వరంగల్ నుంచి మంచిర్యాల వరకు నాలుగు లైన్ల హైవే రోడ్డు నిర్మించాలని నిర్ణయించింది. భూసేకరణ కోసం సుమారు ఐదేళ్ల క్రితం గెజిట్ ను విడుదల చేసింది. ఆ గెజిట్లో పేర్కొన్న రోడ్ మ్యాపు అనుసరించి నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నేతృత్వంలో జిల్లా రెవెన్యూ ఆఫీసర్లు భూసేకరణ సర్వే పనులు చేపట్టారు. ఇందుకోసం అప్పట్లో గ్రామసభలు కూడా నిర్వహించారు. మొగుళ్లపల్లి మండలంలో 8.78 కిలోమీటర్లు, చిట్యాల మండలంలో 6.85 కిలోమీటర్లు, టేకుమట్ల మండలంలో 9 కి లోమీటర్ల వరకు భూమి అవసరం ఉందని ఆఫీసర్లు గుర్తించి, సర్వే నంబర్ల వారీగా పట్టాదారులను గుర్తించి నోటిఫికేషన్ కూడా జారీచేశారు. రైతులకు మార్కెట్ ధర చెల్లించక పోవడంతో పనులకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి.

**భూమి కోల్పోతే రైతులు రోడ్డున పడతారు : నవాబుపేట తాజా మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ..**

రోడ్డు నిర్మాణంలో భాగంగా భూమి కోల్పోతే రైతులు రోడ్డున పడతారు. వ్యవసాయంపై ఆధారపడి ఈ ప్రాంత రైతులు జీవనం కొనసాగిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో నేషనల్ హైవే రోడ్డు నిర్మాణం పేరుతో భూములు తీసుకుంటే రైతులు ఎలా బతకాలి. రైతులకు ప్రత్యామ్నాయంగా జీవనాధారం చూపిస్తేనే సమస్య పరిష్కారం అవుతుంది.

# పకడ్బందీగా పోస్టల్ బ్యాలెట్స్ నిర్వహణ

- అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐటిడిప పిఓ చిత్ర మిశ్రా



**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 26(జనంసాక్షి) :** పార్లమెంట్ లోక్ సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెక్టోరల్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ టీమ్స్ కు పోస్టల్ బ్యాలెట్ (ఏవీఎస్సీ, ఏవీపీడీ, ఏవీసీఓ, ఏవీఈఎస్) పై అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి చిత్రా మిశ్రా, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి తో కలిసి, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, నిబంధనలు, తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. 85 ఏళ్ల పై బడిన వయోవృద్ధులు, దివ్యాంగులు, ఎసెన్షియల్ సర్వీసెస్ ఓటర్లు, కొవిడ్ బాధితులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించిందని అన్నారు. మే 3 నుంచి 8 లోగా వారి ఓటును నమోదు చేస్తామని తెలిపారు. ఎసెన్షియల్ సర్వీసెస్ ఓటర్లు ఓటర్ ఫేసిలిటేషన్ సెంటర్ల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని వివరించారు. ఫార్మ్-13ఏ, 13బీ, 13 సీ ల్లో పోస్టల్ బ్యాలెట్ పేపర్ సీరియల్ నంబర్, అటెస్టెడ్ సంతకంతో పాటు వివరాలను సరైన విధంగా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ఎక్కడ ఎటువంటి తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. ప్రతి ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. నిబంధనల మేరకు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల లోపలికి మొబైల్ ఫోన్లను అనుమతించరాదని పేర్కొన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిరోజూ పోస్టల్ బ్యాలెట్ వివరాలను రిజిస్టర్ లలో నమోదు చేసి సరైన విధంగా నిర్వహించి, రిపోర్టును సంబంధిత అధికారులకు అందజేయాలన్నారు. ఇంటి నుంచి ఓటు వేసే ప్రక్రియను వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా సరిగ్గా నిర్వహించాలని తెలిపారు. అనంతరం సంక్షేమ భవనం లో ఏర్పాటు చేయనున్న ఫెసిలిటేషన్ సెంటర్ ను సందర్శించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, స్థానిక ఎమ్మార్వో విజయభాస్కర్, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్, సెక్టోరల్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ టీమ్స్, ఎన్నికల సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలో నగదు సీజ్



**బయ్యారం, ఏప్రిల్ 26 (జనంసాక్షి):** మహబూ బాబాద్ ఎస్పీ ఆదేశాల మేరకు గార్ల బయ్యారం సర్కిల్ లో సిఐ రవికుమార్,ఎస్ఐ(ట్రైనీ ఐపీఎస్) పండరీ చేతన్, గార్ల ఎస్ ఐ జీనత్ కుమార్ సిబ్బందితో శుక్రవారం బయ్యారం, సత్యనారాయణపురం క్రాస్ రోడ్ల లో వాహనం తనిఖీలు చేస్తుండగా బయ్యారం పరిధిలో ఇల్లందు- మహబూబాబాద్ ప్రధాన రహదారిపై ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తి 70 వేల రూపాయలు నగదును సరైన ఆధారాలు లేకుండా తీసుకెళు ్తండడంతో ఆ నగదు ను సీజ్ చేశారు.అదే ప్రాంతంలో ద్విచక్ర వాహనం పై వెళుతున్న డీలర్ ను తనిఖీ చేయగా అతని దగ్గర ఒక లక్ష వెయ్యి రూపాయలు నగదు సీజ్ చేసినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్ల ఎస్సై జీనత్, బయ్యారం ఎస్సై మౌలానా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొత్తం రూ. 31,64,280 ల నగదు సీజ్

- జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు జిల్లాలో రూ. 31,64,280 ల నగదు సీజ్ చేసినట్లు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. శుక్రవారం వరంగల్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, సహాయ రిటర్నింగ్ అధికారులతో సాధారణ పరిశీలకురాలు సంగీత రణ్వీర్ చంద్, వ్యయ పరిశీలకులు ధీరజ్ రంగా, పోలీస్ పరిశీలకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో 317 పోలింగ్ కేంద్రాలున్నాయని, వాటిలో 61 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలున్నట్లు తెలిపారు. 206 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నామని, మిగిలిన పోలింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హెూమ్ ఓటింగ్ కు 85 మంది దరఖాస్తు చేసుకున్నారని, మూడు రూట్లుగా విభజించామని, మూడు టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డీఓ నరేష్, డిపిఆర్వో శ్రీనివాస్, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.



## అప్పులబాధతో రైతు ఆత్మహత్య

**తరిగొప్పుల, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** తరిగోప్పుల మండల కేంద్రంలోని స్థానిక ఎస్సై తెలిపిన వివరాల మేరకు సోలిపూర్ గ్రామానికి చెందిన ఉచ్ఛంతల శ్రీను (47) వృత్తి వ్యవసాయం అను వ్యక్తి వ్యవసాయం అతను దాదాపుగా 30 సంవత్సరాల నుండి వ్యవసాయం చేస్తున్నారు వ్యవసాయం చేసుకోవడానికి నీళ్లు లేక బోర్లు వేయించడం జరిగింది కానీ నాలుగు బోర్లు వరకు వేయించడం జరిగింది అన్ని బోర్లు ఫేల్ కావడంతో, అతను కొత్తగా ఇల్లు కూడా కట్టడం జరిగింది వీటన్నిటికీ డబ్బులు లేక అప్పు చేయడం వలన అతను చేసిన వరి సాగు సరిగ్గా పండగకపోవడంతో అప్పు ఎలా తీర్చాలో తెలియక శుక్రవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో తన బావి వద్ద ఉన్న సర్కారు తుమ్మ చెట్టుకు ఉరివేసుకొని చనిపోవడం జరిగిందని కుటుంబ సభ్యులు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై ఐయాల శ్వేత తెలిపారు

## రెండవ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 26 (జనం సాక్షి) :** పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సాధారణ పరిశీలకురాలు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సమక్షంలో రెండవ విడత ర్యాండమైజేషన్ ఎన్ ఐ సి రూపొందించిన సాఫ్ట్ వెర్ ఆన్లైన్ ద్వారా నిర్వహించారు. జిల్లాలో పాక్షికంగా ఉన్న పాలకుర్తి, పరకాల , వరంగల్ పశ్చిమ నియోజక వర్గాలకు సంబంధించిన 809 పోలింగ్ కేంద్రాలకు 3964 మందిని రెండవ విడత ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందని అన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో అవకాశం ఇవ్వండి

- మాలోత్ కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించండి
- మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్



**డోర్నకల్, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత కు అవకాశం ఇవ్వండి అండగా ఉంటామని మాజీ మంత్రి డిఎస్ రెడ్యానాయక్ అన్నారు.డోర్నకల్, సీరోల్ మండలాలలోని పలు గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నిక మానుకోట పార్లమెంట్ అభ్యర్థి డోర్నకల్ నియోజకవర్గ బిడ్డ మాలోత్ కవిత కు కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని ఆయన అన్నారు. డిసెంబర్ 9న రెండు లక్షల రూపాయలు రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మళ్లీ ఆగస్టు 15న రుణమాఫీ చేస్తామని ప్రజలకు మరోసారి మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని ప్రజా సమస్యలపై పోరాడేందుకు పార్లమెంట్ అభ్యర్థి కవితకు గెలిపించాలని అన్నారు.మే ఒకటో తారీఖున మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రోడ్ షో కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నున్న రమణ, ఎంపీపీ డీఎస్ బాలు నాయక్, సొసైటీ చైర్మన్లు సిహెచ్ బిక్షం రెడ్డి, కొండపల్లి సీతారాం రెడ్డి, వైస్ చైర్మన్ యలమది మన్మధరావు, మండల యూత్ అధ్యక్షుడు ఆంగోత్ హరీష్, మాజీ సర్పంచులు బోయినపల్లి వెంకన్న, బానోత్ ఫుల్ సింగ్, అంగోత్ మోహన్, పగడాల అంజయ్య, అజ్మీర భారతి బాల్య నాయక్, గూగులోత్ శ్రీను నాయక్, ధనియాకుల వీరయ్య, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు మన్య ప్యాట్ని, రాయల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ప్రజలకు తాగునీరు అందించాలి

**పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రత్యేక కమిషనర్ బి షఫీ ఉల్లా**



**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 26(జనంసాక్షి) :** గ్రామాలలో ప్రజలకు ప్రణాళిక బద్ధంగా తాగునీరు అందించాలని, నర్సరీ ప్లాంటేషన్‌లలో మొక్కలకు నిరంతరం నీరు సమృద్ధిగా అందించాలని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రత్యేక కమిషనర్ బి షఫీ ఉల్లా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రత్యేక కమిషనర్ బి షఫీ ఉల్లా, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, డిఆర్డిఏ శ్రీనివాస్ కుమార్ లతో కలిసి గ్రామాలలో త్రాగునీరు సరఫరా, నర్సరీల నిర్వహణ, ఉపాధి హామీ పథకం పనితీరు పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రత్యేక కమిషనర్ బి షఫీ ఉల్లా మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు త్రాగునీరు అందించాలని నర్సరీ ప్లాంటేషన్ మొక్కలకు సకాలంలో నీరు అందించాలని అన్నారు. గ్రామాలలో ఉండే ప్రత్యేక అధికారులు నర్సరీల పెంపకంపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. నర్సరీల నిర్వహణ విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించకూడదని నర్సరీ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

గ్రామాలలో ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేయాలని ఏదైనా గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించకపోతే ఆ స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో లను ఆదేశించారు. మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారులు ఉపాధి హామీ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని గ్రామస్థాయి సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఉపాధి హామీ పనులలో ప్రతి గ్రామం నుంచి రోజువారిగా 150 మంది కూలీలు పాల్గొనే విధంగా వారికి 250 రూపాయలు కూలి వచ్చే విధంగా చూడాలని, పని ప్రదేశాలలో తప్పని సరిగా షెడ్ నెట్స్, త్రాగు నీరు, మెడికల్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలని అన్నారు.

# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ దాడులు



**మహబూబాబాద్ ఏప్రిల్ 26 జనంసాక్షి:**వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు ఆధ్వర్యం లో శుక్రవారం రోజున నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఖానాపూర్ మండలం నాజీ తండా, బొటిమీది తండా, గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గూడూరు మండలం లోని లక్ష్మణ్ తండా గ్రామాల్లో వరంగల్ ఎన్ఫోర్స్మెంట్, టాస్క్ ఫోర్స్ వరంగల్, నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్, గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది కలసి జాయింట్ రైడ్స్ నిర్వహిఞచడం జరిగింది.అనంతరం అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు మాట్లాడుతూ ఈ దాడులలో 14 కేసులు నమోదు చేసి, 9 మందిని అరెస్టు చేయడం జరిగింది. 175 లీటర్ల నాటు సారా 30 కిలోల చెక్కెర స్వాధీనం చేసుకొని, 5900 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగింది.ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నుండి ఇప్పటి వరకు గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారా స్థావరాలపై విస్తృత దాడులు నిర్వహించి 81 కేసులు నమోదు చేసి 43 మంది వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది. 1368 లీటర్ల నాటు సారా, 1040 కిలోల బెల్లం 7 వాహనాలను స్వాధీనం చేసుకొని, 7279 లీటర్ల బెల్లం, చెక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగింది.అదేవిధంగా అక్రమంగా మద్యం అమ్ముతున్న బెల్ట్ దుకాణాలపై దాడులు నిర్వహించి 36 మంది వ్యకులపై కేసులు నమోదు చేయడం జరిగింది. 22 మంది పాత నేరస్తులను, అనుమానితులను తహసీల్దార్ ల ఎదుట బైండోవర్ చేయడం జరిగింది.బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించిన ఇద్దరు వ్యక్తులు 1,00,000 రూపాయల జరిమానా చెల్లించడం జరిగిందని అన్నారు. ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ సీఐ నాగేశ్వర్ రావు, టాస్క్ ఫోర్స్ సీఐ రమేష్ చందర్, గూడూరు సీఐ భిక్షపతి, నర్సంపేట సీఐ నరేష్ రెడ్డి, ఎస్ ఐ లు శార్వాణి, రాజేశ్వరి, శిరీష సిబ్బంది పాల్గొన్నారు

# ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెరగాలి

**పాఠశాలల్లో పనుల వేగం పెంచాలి**

**తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**ఉపాధి హామీ పథకం పనుల్లో కూలీల సంఖ్య పెరగాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.జిల్లాకేంద్రంలోని ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఉపాధి హామీ పథకం పనులు, మంచినీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు, గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులు తదితర అంశాలపై ఎంపిడీవోలు, డిపివోలు, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతి రాజ్, గిరిజన సంక్షేమ, టిఎస్ఈడబ్ల్యూ ఐడిసి, విద్యాశాఖ, పంచాయతి కార్యదర్శులతో శుక్రవారం కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లోని అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పథకం పనుల జాబ్ కార్డులు జారీ చేయాలని ఎంపిడీవోలకు సూచించారు. ఉపాధి హామీ ద్వారా కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కూలీలు తక్కువగా వస్తున్న గ్రామాలలో ఉపాధి హామీ పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 100 రోజుల పని దినాలకు తగ్గకుండా పని కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో గత సంవత్సరం కంటే 10 శాతం ఎక్కువ పని దినాలు కల్పించాలన్నారు. గ్రామపంచాయతీల పరిధిలో 200 మందికి తగ్గకుండా ఉపాధి హామీ పథకం పనులకు కూలీలు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.వేసవిని దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రదేశాలలో నీడ కొరకు షేడ్ నెట్లు, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వచ్చేవారం నిర్వహించే సమావేశంలో ఎంపీడీవోలు తమ మండలాల్లో ఉపాధి హామీ పనుల్లో ముందు, వెనుకంజలో ఉన్న గ్రామాల సమగ్ర నివేదికలను అందించాలని తెలిపారు. పంచాయితీ కార్యదర్శులు గ్రామ స్థాయిలో ఉపాధి హామీ పనులపై పర్యవేక్షణ చేయాలని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలని పక్కా ప్రణాళిక బద్ధంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు. చేపట్టిన మేజర్ పనులను మే 15వ తేదీలోగా పూర్తి చేసి, పాఠశాలలు పున ప్రారంభం నాటికి మిగిలిన చిన్న చిన్న పనులను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 271 పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టాల్సి ఉండగా 209 పాఠశాలలకు ఇంజినీరింగ్ అధికారులు అందచేసిన ప్రతిపాదనలు మేరకు పరిపాలనా అనుమతులు జారీ చేశామని తెలిపారు. ఇప్పటికే అంచనాలలో 25 శాతం నిధులు విడుదల చేయడం జరిగిందని పనుల పురోగతి పై ఆయా పాఠశాలలప్రధానోపాధ్యాయులు నిరంతర పర్యవేక్షణ చేయాలని, పనులు సకాలంలో పూర్తి చేయుటకు మైక్రో లెవెల్ ప్రణాళిక రూపొందించి పనుల్లో వేగం పెంచాలన్నారు. పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని అన్నారు. పనులకు సంబంధించి కొనుగోలు చేయనున్నమెటీరియల్, పనుల వివరాలను ఎంబి రికార్డు చేయాలని అన్నారు. పనులు పూర్తికాకముందే డబ్బులు చెల్లించినట్లయితే పనుల్లో జాప్యంజరిగే అవకాశం ఉన్నందున పూర్తిస్థాయిలో పనులు జరిగిన తర్వాతనే నిధులు విడుదల చేయాలన్నారు. సోమవారం నుండి జరుగుతున్న పనులను ఆకస్మిక తనిఖీ చేయడం జరుగుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల్లో జాప్యం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలలోని గ్రామసమాఖ్యలు పనుల్లో నాణ్యత పరిశీలించాలని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కోసం చేపట్టినవే ఈ పనులని ఆయన గుర్తు చేశారు. పనుల్లో జాప్యం, ఆసక్తి చూపక పోతే తొలగించి, మరొకరికి అప్పగించాలని నూటికి నూరు శాతం పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున పక్కా ప్రణాళికలతోత్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఎండల తీవ్రత వల్ల నీటి నిల్వలు అడుగంటి పోయే అవకాశం ఉందని వెంటనే గుర్తించి ప్రత్యామ్నాయంగా వ్యవసాయ, ప్రయివేట్ బోర్ల నుండి త్రాగు నీరు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు మిషన్ భగీరథ, గ్రిడ్ ఇంజనీర్ లు పంచాయతీ కార్యదర్శులు సమన్వయ పరుచుకుంటూ త్రాగు నీటి సమస్య రాకుండా చూడాలన్నారు.గ్రామాలలో త్రాగునీటి బోర్లు మరమ్మత్తుకు గురైతే వెంటనే వాట్సప్ గ్రూప్ లో సందేశం పంపాలని ప్రైవేట్ బోరు వెల్స్ నుండి నీరు అందించాలని పేర్కొన్నారు.గ్రామాలలో ఎక్కడ తాగునీటి సమస్య వచ్చిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణరావు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డిఓ నరేష్, గ్రిడ్ ఈఈ మాణిక్యరావు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎపివోలు, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

# పేదింటి పెళ్లిళ్లకు పెద్దన్న లాగా ఆదుకుంటున్న శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట ఏప్రిల్ 26 ( జనం సాక్షి)** బచ్చన్నపేట మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కోడూరి శివకుమార్ గౌడ్ గ్రామంలో పేద కుటుంబంలో పుట్టిన ఎవరైనా సరే ఆడపడుచుల పెళ్లిళ్లకు పుస్తె మెట్టెలు. ఆర్థిక సహాయం ఏదో ఒకటి చేసి ఆ నిరుపేద కుటుంబానికి ఆర్థికంగా చేయూతనిచ్చి ఇంటికి పెద్దన్న గా ఉంటాడు. శుక్రవారం కొన్నే గ్రామానికి చెందిన పిట్టల ఇస్తారి శ్యామల కూతురి వివాహానికి మరియు గొల్లపెల్లి రాజమణి బాలయ్య కూతురు వీరిద్దరి కూతుర్ల పెళ్లిళ్లకు హాజరై వధూవరులను ఆశీర్వదించి ఆర్థిక సాయం చేశారు. ప్రేమతో ఆర్థిక సహాయం చేసిన కోడూరి శివకుమార్ గౌడ్కు అమ్మాయిల కుటుంబాలు కృతజ్ఞతలు తెలుపుతూ నిండు నూరేళ్లు జీవించాలని దీవించారు. ఈ కార్యక్రమాలలో పట్నం శట్టి భద్రయ్య పశుల సూరి పశుల కమలాకర్ నాగపురి బిక్షపతి బాలరాజ్ యాట మహేష్ తదితరులు ఉన్నారు

# గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్




**పలిమెల, ఏప్రిల్ 26 (జనం సాక్షి)** మండలంలోని పంకెన గ్రామంలో బస్టాండ్ సమీపంలో గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకు న్నారు పలిమెల పోలీసులు. మహదేవపూర్ సిఐ రాజేశ్వ రరావు ఆదేశాల మేరకు నమ్మ దగిన సమాచారంతో పోలీస్ సిబ్బంది పంకెన గ్రామానికి చెందిన పాగె రాజు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. సదరు వ్యక్తి దగ్గర నుండి 350 గ్రాముల గంజాయినీ స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్ట్ చేశామని పోలీసులు తెలిపారు. ఎస్సై తమాషా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో సదరు వ్యక్తి గత కొన్ని రోజులు గా గంజాయినీ యువతకి అమ్ముతున్నాడు అని తెలిసి, నమ్మదగిన సమాచారం మేరకు అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్ చేశామన్నారు. వేసవి సెలవులు కావడంతో పిల్లలు ఎటు వెళ్తున్నారు ఎం చేస్తున్నారు అని తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి అని లేదంటే ఇలా గంజాయి లేదా ఇతర వ్యసనాలకు బానిసలు గా మారుతారని జాగ్రత్త గా ఉండాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తమాషా రెడ్డితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో కొలువుదీరిన గంగమ్మ తల్లి



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 26 (జనం సాక్షి)** రంగశాయిపేట బెస్తం చెరువు వద్ద అత్యంత వైభవంగా గంగమ్మ, పోతురాజు ఆలయాన్ని నిర్మించి, శుక్రవారం యంత్ర, కలశ , విగ్రహ ప్రతిష్టాపన చేశారు. అంతకుముందు గణపతి పూజ స్టార్ట్ దేవత యజనమును వాస్తు మరి యు ధీకరణ దత్తన్యాసం నవరత్నాన్యాసములు నిర్వహించారు ఉదయం 11 గంటలకు మం గళ వాయిద్యములచే వేదం మంత్రోచ్చారణల నడుమ పూజా దంపతులచే సుముహూర్తములో శ్రీ గంగమ్మ తల్లి పోతరాజు స్వామి శిఖర కళాశాల ప్రతిష్టాపన కుంభం పోయుట దృష్టిస్తాపన గో దర్శనము జయ దయ తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిఞచారు బ్రహ్మశ్రీ భాస్కరాచార్యులు డాక్టర్ గోనుగుంట నాగేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఈ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు వైభవంగా జరిగాయి వేలాదిమందికి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు గంగమ్మ ఆలయ కమిటీ బాధ్యులు భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్



**దోర్నకల్, ఏప్రిల్ 26, జనం సాక్షి:** మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ మండలం మలైక ంంట తండా గ్రామ మాజీ సర్పంచ్ బానోత్ ఫుల్ సింగ్ నాయక్ కుమారుడు నవీన్ వెడ్స్ మనీషా వివాహ మహోత్సవానికి దోర్నకల్ మాజీ శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయక్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.నూతన వధూవరులు మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పాదాలకు నమస్కరించి ఆయన ఆశీస్సులను తీసుకున్నారు. ఆయు రారోగ్య ఐశ్వర్యాలతో పిల్లాపాపలతో నూతన వధూవరులు కలకాలం సంతోషంగా జీవిం చలని మాజీ ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలు నాయక్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నున్న రమణ,చేరెడ్డి బిక్షం రెడ్డి, రాయల వెంకటేశ్వర్లు, రాయల నరేష్, మాజీ సర్పంచ్ ఆంగోతు మోహన్,బానోత్ శ్రీను నాయక్,దనాకుల వీరయ్య, డిఎస్ శంకర్, కొత్తపల్లి కొండల్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**చిట్యాల, మార్చి 26( జనం సాక్షి)** అంగన్ వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ఖాజా మొహినుద్దీన్, సూపర్ వైజర్ జయప్రద అన్నారు. మండల కేంద్రంలోని అంగన్ వాడి సెంటర్ లో శుక్ర వారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని స్థానిక తహసిల్దార్ ఖాజా మొయినుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ జయప్రద మాట్లాడుతూ మూ డు సంవత్సరముల నుండి ఆ రు సంవత్సరాల పిల్లలం దరూ జూన్ 2023 నుండి ఏప్రిల్ 24 వరకు పది నెలల కాలంలో పి ల్లలు ఆరు అంశాల ద్వారా నే ర్చుకున్న కార్యక్రమాలపై పిల్లల కు స్టార్ గుర్తులు ఇస్తామన్నా రు . తల్లులందరికీ పిల్లలకు మూడు స్టార్ గుర్తులు వస్తే అ న్ని రంగాలలో ఫస్ట్ ర్యాం క్ లో ఉన్నట్లు .రెండు స్టార్ గుర్తులు వస్తే ఇం ట్లో తల్లిదండ్రులు ప్రోత్సహించాల ని చెప్పారు. ఒక్క స్టార్ గుర్తు వస్తే పిల్లలు అనారో గ్యప రంగా వెనుకడుగులో ఉన్నారని తల్లి దండ్రులు అన్ని విష యాల్లో ఎక్కువ శ్రద్ధ చూపించాలని సూచించినారు. పిల్లలను ప్రైవే ట్ స్కూల్లో వేయ కుం డా అంగ న్ వాడీ కేంద్రా ల్లో న మోదు చేసినట్లయితే పిల్ల లు ఆరోగ్య పరంగా ఎదుగుతూ ఉంటారని అన్నారు. ఈకార్యక్ర మంలో అంగన్ వాడి టీచర్లు సంధ్యా రాణి, సుజాత తదితరులు పాల్గొ న్నారు.

## తీన్మార్ మల్లన్నను కలిసిన కాంగ్రెస్ యూత్ నాయకులు



**బచ్చన్నపేట ఏప్రిల్ 26 ( జనం సాక్షి)**వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లా పట్టభద్రుల ఎం ఎల్ సి అభ్యర్థిగా ఎన్నిక అయినటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్నను శుక్రవారం బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు నల్లగోని వేణు గౌడ్ మరియు మచ్చ సందీప్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికలలో మల్లన్న గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు

# పెద్దపల్లి లో బిజెపి గెలుపు తథ్యం

## బి జె పి మండల అధ్యక్షులు ప్రభాకర్



**మల్హర్, ఏప్రిల్ 26(జనంసాక్షి)**పెద్దపల్లి పార్లమెంటు సెగ్మెంట్ లో బిజెపి పార్టీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ గెలుపు తథ్యం అని బిజెపి మల్హర్‌రావు మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ అన్నారు. గురువారం పెద్దపల్లిలో బిజెపి పార్టీ నుంచి ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన గోమాసే శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ మండల పార్టీ అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ మాట్లాడుతూ యావత్ దేశం మొత్తం నరేంద్ర మోడీ నాయకత్వం కోరుకుంటుందని అన్నారు. 400 ఎంపీ సీట్లే లక్ష్యంగా దేశ ప్రజలు తీర్పు ఇవ్వడం మూడో సారి నరేంద్ర మోడీ ప్రదాని అవ్వడం తథ్యం అని ఈ సందర్భంగా తెలిపారు

# కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

## డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీ హరి రావు



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్26,జనంసాక్షి,,** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం డీసీసీ అధ్యక్షులు కూచాడిశ్రీహరి రావు డీసీసీ క్యాంపు కార్యాల యం లో శ్రీహరి అధ్యక్షతన నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పా రీముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా పార్లమెంట్ ఎన్నికల మేనిఫోస్టు గ్యారంటీ కార్డు లను మం డల వారీగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లా డుతూ. .కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కొరకు అను నిత్యం పాటు పడే పార్టీ అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల కు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు.ప్రతీ ఒక్క కార్యకర్త తమ తమ భూత్ స్థాయి నుండి ప్రతీ ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ,, చేయబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ,కలిసి కట్టుగా సమిష్టిగా కృషి చేసి,కాంగ్రెస్ పార్టీ గెలుపు కు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో పురపాలక అధ్యక్షులు గంగ్రత్ ఈశ్వర్ ,మాజీ పురపాలక అధ్యక్షులు అప్పాల గణేష్ చక్రవర్తి ,మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎర్రవోతూ రాజేందర్ ,సీనియర్ నాయకులు అర్జుమంద్ అలి, పట్టణ అధ్యక్షులు చిన్ను ,సాద సుదర్శన్ ,వివిధ మండల ఎంపీటీసీ లు ,జెడ్పిటీసీ లు ,ఎంపీపీ లు ,వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు ,పట్టణకౌన్సిలర్లుఆలయచైర్మన్‌లునాయకుకు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల అంకితభావంతో పనిచేశారు



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 26 (జనం సాక్షి)** హనుమకొండ జిల్లా ట్రైనీ కలెక్టర్ గా శ్రద్ధా శుక్లా తన శిక్షణాకాలంలో అంకితభావంతో పనిచేశారని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు .హనుమకొండ జిల్లా ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా శిక్షణకాలం పూర్తి కావడంతో ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని శుక్రవారం సాయంత్రం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ట్రైనీ కలెక్టర్ గా శ్రద్ధా శుక్లా అన్ని శాఖల అధికారులతో కలిసి మెలిసి పనిచేసి వారి నుంచి ఆయా శాఖల వివరాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారని అన్నారు. భవిష్యత్తులో మంచి అధికారిగా గుర్తింపును పొందాలని ఆకాంక్షించారు. తనకు అప్పగించిన ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించారని ప్రశంసించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా మాట్లాడుతూ తన శిక్షణ కాలంలో జిల్లా కలెక్టర్ తో పాటు, అన్ని శాఖల అధికారుల సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. శిక్షణలో తెలుసుకున్న అంశాలు మున్ముందు తనకి ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా ను శాలువాలు, జ్ఞాపికలతో కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై. వి.గణేష్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందించిన అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు పిర్ల కృష్ణ బాబు



**నూగూర్ వెంకటాపురం ఏప్రిల్ 26(జనం సాక్షి ):-** అగ్ని ప్రమాదంలో జీవన ఉపాధి కోల్పోయిన కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు పీర్ల కృష్ణ బాబు ఆర్థిక సాయం అందించడం జరిగింది.ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఏదిర గ్రామ పంచాయతీ పరిధిలో ఒంటిచింత గూడెం లో ఇటీవల గోగులపాటి రాణి, ఇల్లు కరెంట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా అగ్నికి ఆహుతైంది. ఆ విషయం తెలుసుకున్న అమ్మ పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పీర్ల కృష్ణ బాబు అగ్ని బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన వంతు ఆర్థిక సాయం అందించారు. అగ్ని బాధిత కుటుంబాన్ని ఓదార్చారు, గృహెూపకారాణలతో పాటు నిత్యవసర సరుకులు సామాగ్రి పూర్తిగా కోల్పోయిన కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అయన కోరారు.వారికి నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. సందర్భంగా ఒంటిచింత గూడెం గ్రాస్తులు అమ్మ పౌండేషన్ సంస్థ ను అభినందించి హార్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో అమ్మ పౌండేషన్ కార్య వర్గ సభ్యులు సమ్మయ్య, శ్రీను, భాస్కర్, రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అసలు స్వరూపం బయటపడ్డది



**భీమదేవరపల్లిబీఏప్రిల్26(జనం సాక్షి)** కర్ణాటక రాష్ట్రానికి చెందిన బిజెపి నాయకుడు అనంత కుమార్ హెగ్డే మరియు రాజస్థాన్ కు చెందిన బిజెపి నాయకురాలు జ్యోతి మిర్ధా ఇరువురు మాకు 400 సీట్లు వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చి వేస్తామని బహిరంగ ప్రకటన చేశారు. ఆ ప్రకటనతో దేశంలోని ప్రజాస్వామికవాదులు, మేధావులు, ప్రజలు ముక్తకంఠంతో నిరసనలు వ్యక్తం చేయడంతో ఎన్నికల సందర్భంగా పార్టీకి నష్టం వాటిల్లుతుందనే ఉద్దేశంతో స్వయంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఒక అడుగు ముందుకు వేసి అంబేద్కరే మళ్లీ పుట్టిన రాజ్యాంగాన్ని మార్చలేడు అని ఆ వార్తలను సర్దిచేసే ప్రయత్నం చేశారు, కానీ నరేంద్ర మోడీ ప్రకటన తర్వాత అతని మంత్రివర్గంలోని మరొక మంత్రి గజేంద్ర సింగ్ శకావత్ రాజ్యాంగాన్ని మార్చితే తప్పేంటని మాట్లాడినారు ఈ రీతిగా బిజెపి నాయకులు వరుసగా రాజ్యాంగం గురించి లౌకికత్వం గురించి మరియు రిజర్వేషన్ల గురించి మాట్లాడడం రాజ్యాంగాన్ని మార్చేటు వంటి అంశము వారి ఎజెండాలో ఉన్నటువంటి అంశం బయట పడింది. ఇప్పటికైనా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలు రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్లు పొందుతున్న ఓబీసీలు కూడా ముక్తకంఠంతో బిజెపిని వాక్యలను ఖండిస్తు రాబోయే ఎన్నికల్లో బిజెపికి ఓటుతో బుద్ధి చెప్పుతూ ఉద్యమించాలని విజ్ఞప్తి చేస ్తున్నాం .ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కో.ఆర్డినేటర్ ద్యాగల సారయ్య, మహమ్మద్ షరీఫ్ఉద్దీన్, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల రేణికుంట్ల బిక్షపతి, మాసాని శంకరయ్య, మాడుగుల మోహన్,ముజ్జిగసంపత్ వెంకన్న,వేముల తదితరులు పాల్గొన్నారు